
అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 06 సెప్టెంబర్ 2022 పేజీలు : 04


# గురువును మించిన దైవం లేదు





ఉపాధ్యాయులను సత్కరిస్తున్న కలెక్టర్ తదితరులు

- ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన జిల్లా కలెక్టర్
- ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం

**అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని డ్రామా హాల్‌లో జిల్లా స్థాయి గురు పూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికిజిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, గ్రంథాలయ చైర్‌పర్సన్ ఉమామోహన్‌రెడ్డి, నగర డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, డిఈఓ కె.శామ్యూల్, అనంతపురం డిప్యూటీ డీఈఓ పద్మప్రియ, గుత్తి డిప్యూటీ డీఈఓ శంకర్ ప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి మనిషి జీవితంలో గురువులకు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. గురువులు వేసిన పునాదుల మీదే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. ఇంటర్మీడియేట్ వరకు సాధారణ విద్యార్థిగా ఉన్న తాను బిట్స్ పిలానీలో సీటు సాధజంచిన, ఐఎఎస్ సాధించినా అందులో గురువుల పాత్ర ఎంతో ఉందన్నారు. గురువులను గురించి ప్రస్తావిస్తూ ఆమె వారి మాతృమూర్తిని గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎన్నో రకాల వృత్తులకు దినోత్సవాలు ఉన్నప్పటికీ ఉపాధ్యాయ దినోత్సవం ప్రత్యేకమన్నారు. ఇంజినీర్ల దినోత్సవం, ఫోటోగ్రాఫర్ల దినోత్సవం వంటివి ముఖ్యంగా ఆయా రంగాల్లో ఉన్నవారు మాత్రమే అరకొరగా జరుపుకుంటారన్నారు. ఒక్క ఉపాధ్యాయ దినోత్సవం మాత్రమే అందరూ వేడుకలాగా జరుపుకుంటారన్నారు. అనంతరం 24 మంది ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రెటరీ లోకేశ్వర్‌రెడ్డి, అనంతపురం ఎంఈఓ వెంకటస్వామి, పలువురు హైస్కూల్ హెచ్‌ఎంలు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అజ్ఞాన అంధకారం నుండి జ్ఞాన వెలుగులోకి తీసుకువచ్చే మహోన్నత వ్యక్తే ఉపాధ్యాయుడు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

**కొత్తచెరువు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త**

అజ్ఞానమనే అంధకారం నుండి జ్ఞానమనే వెలుగులోకి తన విద్యార్థులను తీసుకువచ్చే మహోన్నత వ్యక్తి ఉపాధ్యాయుడని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి మంగళకర పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవంను సోమవారం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షమ్మ అధ్యక్షతన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థులుగా జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్, జడ్పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, డిప్యూటీడిఇఒ రంగస్వామి, బుక్కపట్నం డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, పుట్టపర్తి మండల అధ్యక్షులు ఎ.వి.రమణారెడ్డి, ఎంపిడిఓ, మండల విద్యాధికారి వెంకటరమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గురుపూజోత్సవం సందర్భంగా జిల్లాలో తమ విధి నిర్వాహణలో విద్యార్థు లను ఉన్నత శిఖరాలు తీసుకెళ్ళడంతో 26 మంది ఉత్తమ ఉపాధ్యాయులు చేసిన సేవలను గుర్తించి వారికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ, అజ్ఞానమనే అంధకారం నుండి జ్ఞానాన్ని జ్యోతిగా మలచి, సంస్కారంను దానికి తోడుగా చేసి ఒక మహోన్నతమైన దేశోద్ధారకుడిగా తీర్చిదిద్దే అక్షర శిల్పే ఉపాధ్యాయుడన్నారు. అప్పటి ఉత్తమ గురువులైన ఆచార్య రాజనీస్, కట్టమంచి రామలింగారెడ్డిలాంటి వారు చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల బోధనతో పాటు క్రమశిక్షణ, ఆటలు, పుస్తకప ఠనం, ఆహారపు అలవాట్లను, సంస్కారవంతమైన విలువలను నేర్పా లన్నా రు. ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ప్రతి ఉపాధ్యాయుడు ప్రతిభావంతులేనని, కావున ప్రభుత్వ పాఠశాలల్లో చదవ డం వల్లనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలరన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంది స్తున్న అనేక సంక్షేమ పథకాలను వినియోగించుకొని విద్యావ్యవస్థలో విప్ల వాత్మక మార్పులు తీసుకురావాలని ఉపాధ్యాయులను కోరారు. అనం తరం డిఇఓ మీనాక్షమ్మ మాట్లాడుతూ, నూతన జిల్లాలో ఉపాధ్యాయ దినో త్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధకృ ష్ణన్ ఉపాధ్యాయునిగా, సామాజికవేత్తగా, సంఘ సంస్కర్తగా, దేశ రాష్ట్రపతిగా మహోన్నత సేవలు అందించి ఉపాధ్యా య వృత్తికే వన్నె తెచ్చిన వ్యక్తిగా కొనియాడారు. ఆయన మైసూరు నుండి కలక త్తాకు ప్రొఫెసర్‌గా వెళ్ళే టప్పుడు గుర్రపు బండిని పూలతో అలంకరించి తమ గురువును కూర్చోబెట్టి రైల్వే స్టేషన్ వరకు విద్యార్థులే లాక్కెళ్ళడం జరిగిన సంఘటను వివరించి అప్పట్లో గురుశిష్యుల మధ్యఉన్న అనుబం ధాన్ని గుర్తు చేశారు. జడ్పి ఛైర్‌పర్సన్ గిరిజమ్మ మాట్లాడుతూ, తరగతి గదుల్లోనే విద్యా ర్థుల భవిష్యత్తు నిర్ణయించబడు తుందన్నారు. పాఠశాలలు దేవాల యాలైనప్పుడు ఉపాధ్యా యులు దేవుళ్ళతో సమానం కారా? అంటూ సభికు లను ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అంది స్తున్న అమ్మఒడి, విద్యాదీవెన, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరు ముద్ద తదితర సంక్షేమ పథకాలను విద్యార్థులు వియోగించుకొని ప్రభుత్వ పాఠశా లలకు మంచిపేరు తీసుకురావడంతో పాడు ఉన్నత స్థాయికి ఎద గాలని కోరారు. నాడు-నేడు క్రింద పాఠశాలలను కార్పోరేట్ స్థాయిలో అభి వృది పరుచుకొని క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాలని ఆకాంక్షించారు.

# నిత్యం గ్రీవెన్స్ అర్జీలను మానిటర్ చేయండి



స్పందన అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

- నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి
- నవంబర్‌లోపు భవన నిర్మాణాలు పూర్తి కావాలి
- సత్వరమే కమ్యునిటీ శానిటరీ భవనాలకు 3 సెంట్ల స్థలం సేకరించండి
- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

**శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త ప్రతినిధి:**

స్పందన గ్రీవెన్స్ అర్జీలను నిత్యం మానిటరింగ్ చేస్తూ నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చూడాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని కలెక్టరేట్ కార్యాలయం నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన 198 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల సమస్యలను సావధానంగా విని సంబంధిత అధికారులకు సదరు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, స్పందన అర్జీలను రీ ఓపెన్ క్యాటరిగిలో మళ్ళీ మళ్ళీ రాకుండా నాణ్యమైన పరిష్కారం చూపించాలని,అర్జీలను వచ్చే వారంనాటికి పరిష్కరించేలా చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. నవంబర్ మాసం లోపు ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. మడకశిర నియోజకవర్గంలోని అగళి, అమరాపురం మండలాల్లో పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని, వాటిని వేగవంతం చేయాలన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులను ప్రభుత్వం సత్వరం చెల్లిస్తుందని భరోసా కల్పించాలన్నారు. గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి నిర్దేశించి లక్ష్యాలను సాధించాలని, గృహ నిర్మాణాలలో మన జిల్లా అగ్రగామిగా నిలపడంలో భాగస్వాములు కావాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 413 కమ్యునిటీ శానిటరీ కాంప్లెక్సులు మంజూరు కాగా, ఇప్పటి వరకు కేవలం 107 మాత్రమే పూర్తయ్యాయని, మిగిలిన 306 అక్టోబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లోను ఖచ్చితంగా సచివాలయాల ప్రక్కనే 3 సెంట్ల స్థలాన్ని సత్వరమే కేటాయించాలని ఆదేశించారు. వీటిలో ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న పెనుకొండ, సోమందేపల్లి, సికెపల్లి, ముదిగుబ్బ, కనగానపల్లి, తాడిమర్రి, కదిరి, నల్లమాడ, నల్లచెరువు, తలుపుల, అమడగూరు, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాలకు సంబందించి అధికారులతో సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డ్వామా పిడి రామాంజినేయులు, డిఇఓ మీనాక్షమ్మ, సిపిఓ విజయ్‌కుమార్, ఎస్‌సిపి ఆర్.గోపాల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ రషీద్, ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి నియోజకవర్గంను

# ప్రత్యేకంగా అభివృద్ధి చేద్దాం

- సత్యసాయి జిల్లా కేంద్రాన్ని ఆదర్శంగా నిలుపుదాం
- కలెక్టర్, జెసి, అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

**పుట్టపర్తి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త**

పుట్టపర్తి నియోజకవర్గంను ప్రత్యేకంగా అభివృద్ధి చేద్దామని జిల్లా అధికారులకు స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం నందు జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ బసంత్‌కుమార్,జాయింట్ కలెక్టర్ చేతన్‌లతో కలసి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. భగవాన్ శ్రీసత్యసాయి బాబా పేరిట వెలసిన నూతన శ్రీసత్యసాయి జిల్లా అభివృద్ధిలో జిల్లా ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుదామన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులకు హంద్రీనీవా నీటితో నింపి, కార్యక్రమానికి రెండు రిజర్వాయర్‌లు గాజులపల్లి, ఎనుము లపల్లి సంబంధించి భూ సేకరణ త్వరగా పూర్తి కావాలన్నారు. ఎన్.హెచ్.342 ముదిగుబ్బ, కోదూరు ప్యాకేజీ 1 క్రింద ముది గుబ్బ- బుక్కపట్నం రహ దారికి భూ సేకరణ నవంబర్ నెల నాటికి పూర్తి కావాలన్నారు. ప్యాకేజీ -2 బుక్క పట్నం-కోదూరు నాలుగువరుసల రోడ్డు భూసేకరణ త్వరగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. పిఆర్ఐ, పిఆర్‌యు, పెండింగ్ పనులు డిసెంబర్ నాటికి పూర్తయ్యేలా చూడాలన్నారు. జెజెఎం పనులకు సంబంధించి 335 పనులకుగాను, 283 పనులు ప్రారంభమ య్యాయని, మిగిలిన 52 పనులు జరిగేలా చూడాలన్నారు. వివిధ సాంకేతిక కారణాలతో నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పింఛన్లను త్వరగా పరిష్క రించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందేలా చూడాలన్నారు. అసైన్‌మెంట్ కమిటీపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన రైతులకు భూ హక్కు కల్పించాలన్నారు. జిల్లా కేంద్రంలో ఆర్.అండ్‌బి గెస్ట్ హౌస్ నిర్మాణా నికి చర్యలు తీసుకోవాల న్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల నిర్మాణా లను త్వరగా పూర్తి చేయాల న్నారు. పుట్టపర్తిని అంతర్జా తీయ టూరి జం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తగిన ప్రణాళికలు రూపొందిం చామన్నారు. వాటిని అమల య్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. 132 సబ్ స్టేషన్ సంబంధించి భూ సేకరణ ఊపూర్తయ్యిందని, పనులు త్వరగా ప్రారం భించాలని, 132 సబ్ స్టేషన్ 220కి మంజూరయ్యేలా చర్యలు తీసుకోవా లన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం మొత్తాన్ని పుడా పరిధిలోకి తీసుకువచ్చామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ళు మంజూరయ్యేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ తనకు సహకరిస్తే ప్రభుత్వం నుండి అనుమ తులు, నిధులు తెచ్చే బాధ్యత తనదన్నారు. ఏ ఒక్కరూ నియోజకవర్గ అభివృద్ధి అలసత్వం వహించడం గతదని ఎమ్మెల్యే దుద్దుకుంట పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వివిధ విభాగాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# డిసెంబర్‌లోగా ప్రభుత్వ భవనాల నిర్మాణాలు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

**అనంతపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో**

ఈ ఏడాది డిసెంబర్ నాటికి జిల్లాలో చేపడుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణాలను పూర్తి కావాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. నవంబరు నాటికి గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లీనిక్కుల నిర్మాణాలు పూర్తి కావాలని, డిసెంబర్ నాటికి డిజిటల్ లైబ్రేరీలు, బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్లు, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు తదితర నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. వచ్చే ఏడాదితో అన్ని భవనాల్లో అధికారిక కార్యకలాపాలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. భవన నిర్మాణాలకు స్థల వివాదాలు, ఇతర ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో రెండు రోజుల్లోగా పరిష్కరించుకుని వారాంతంలోగా పనులు ప్రారంభించాలన్నారు. ఉన్నతాధికారులు సమీక్షించకపోతే నిర్మాణ పనులు చేయాల్సి న అవసరం లేదనే ధోరణి అధికారుల్లో కనిపిస్తోందన్నారు. రెండు, మూడు వారాలుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు పలు భవనాల పరిస్థితి ఉందని, వారం వారం భవన నిర్మాణ దశల్లో మార్పు కనిపించాలన్నారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్సెట్ సీఈఓ కేశవనాయుడు, పంచాయితీరాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డీఆర్ఇడే పిడి నరసింహారెడ్డి, డిపిఓ ప్రభాకర్‌రావు, వ్యయసాయ శాఖ జెడి చంద్రానాయక్, డిఎస్ఓ శోభారాణి, మెప్మా పిడి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.









## గడపగడపలో సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించడమే లక్ష్యం - ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ

## ప్రజా సంక్షేమం, అభ్యున్నతే వైకాపా లక్ష్యం ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

## డిజిటల్ వాలాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలి


సమావేశంలో ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** నేటి మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా జరుగుతున్న డిజిటల్ లావాదేవీల పట్ల అప్రమత్తంగా వుండాలని సైబర్ నేరాల కు తవివ్వరాదని ఎస్ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ కేశవపిళ్లై కోట ఉన్నత పాఠశాలలో మంగళవారం గుత్తికోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో డిజిటల్ మనీ ట్రాన్స్ ఫర్ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుతం పుట్టగొడుగుల్లా ఎన్నో యాప్‌లో ఆన్‌లైన్‌లో వున్నాయని తద్వారా పలువురు మనీ ట్రాన్స్ ఫర్ అయినట్లు వ్యాపారస్తులను మోసగిస్తున్నారన్నా రు. లావాదేవీల పట్ల అప్రమత్తంగా వుండాలని హెచ్చరించారు. అనంతరం యువజన సమితి కన్వీనర్ జగదీష్ తన సెల్‌ఫోనులో డబ్బు లావాదేవీలు జరగకపోయినా జరిగినట్లు చూపించే వ్యవహారాన్ని ప్రదర్శనాత్మకంగా చూపారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు విజయభాస్కరచౌదరి, హెచ్ఎం సుబాన్, ఉపాధ్యాయులు జయరాజ్, రఘు, అన్వర్, రఘురాం, నాయకులు జిలాన్, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## చేయిచేయి కలుపుదాం..రాహుల్ జోడియాత్రను విజయవంతం చేద్దాం

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్


నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జ్ నరసింహులు (ఫైల్‌ఫోటో)

**గోరంట్ల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్‌గాంధీ భారతదేశవ్యాప్తంగా చేపడుతున్న జోడి యాత్ర అనంతపురం జిల్లాలో ఈ నెల 7 నుండి సాగనున్న మహాపాదయాత్రను జిల్లా కాం గ్రెస్ పార్టీ శ్రేణులు విజయవంతం చేయా లని పెనుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పాలసముద్రం నరసింహులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఐక్యత మరియు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్‌గాంధీ భారత జోడియాత్ర ప్రారంభిస్తున్నట్లు తెలి పారు. సెప్టెంబర్ 7న ప్రారంభమై కన్యాకు మారి మీదుగా 3571 కిలోమీటర్లు 148 రోజులు 17 రాష్ట్రాల్లో రెండుకేంద్ర పాలిత ప్రాంతాల్లో 65 లోక్‌సభ, 203 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రోజుకు 20 కిలోమీటర్ల చొప్పున పాదయాత్ర సాగుతూ కాశ్మీర్‌లో ముగుస్తుం దన్నారు. ఈ యాత్ర మన రాష్ట్రంలో అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం డి.హీరేహాల్‌లో ప్రారంభమై కర్నూల్ జిల్లా ఆలూరు, ఆదోని, మంత్రాలయం మీదుగా సాగి మాధవరం అనే గ్రామంలో ముగుస్తుంద న్నారు. భారతదేశ చరిత్రలోనే యాత్ర చాలా ముఖ్యమైందని దేశంలోని బిజెపి పార్టీ మోడి నాయకత్వంలో విధ్వంసకర రాజకీయాలు నెలకొన్న నేపథ్యంలో యాత్ర ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కటక్ నుండి అటల్ట్ వరకు దేశాన్ని ఐక్యంగా వుంచడమే రాహుల్‌గాంధీ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు.

## పరుగులెత్తిన మరువ..గంగపూజలో పాలసముద్రం గ్రామపెద్దలు


గంగపూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు

**గోరంట్ల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు తోడు ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న నీటితో ఒక్కసారిగా చెరువులు నిండుతున్న నేపథ్యంలో మంగళవారం పాలసముద్రం మరువ పారిన తరుణంలో గ్రామపెద్దలు గంగ పూజలు సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. సర్పంచు చిన్నగంగప్ప, పెనుకొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నరసింహులు, వైసిపి షేక్ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ ఫక్రుద్దిన్, సాములపల్లి రాము, జయచంద్రారెడి , గోవిందురెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎంపిపి భర్త నరసింహమూర్తి, రామలింగారెడ్డి, కృష్ణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, తదితర గ్రామపెద్దలు గంగపూజలు నిర్వహించారు. గ్రామ సమీంలోని చెరువు మరువ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ కొబ్బరికాయలు కొట్టి హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుండపోత వర్షం

### - జలమయం అయిన రాయదుర్గం పట్టణం


ధర్నా నిర్వహిస్తున్న వార్డు ప్రజలు

**రాయదుర్గంటౌన్, సెప్టెంబర్ 6 ( ప్రభాతవార్త) :** సోమవారం రాత్రి కురిసిన భారీవర్షాలకు రాయదుర్గం పట్టణంలోని ఇళ్లలోకి, షాపుల్లోకి నీరు చేరడంతో ప్రజలు చాలాఇబ్బందులు పడ్డారు.ప్రధాన రహదారులన్నీ జలమయం అయ్యాయి. దీంతో వ్యాపారస్తులకు త్రీవనష్టం వాటిల్లింది. పట్టణంలోని సిద్ధేశ్వరకాలనీ, కొలిమి వీధి, మధు టాకిస్ , రామస్వామి వీధి లక్ష్మీబజార్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల ప్రధాన రహదారులు రాకపోకలు అంతరాయం ఏర్పడింది. పట్టణంలోని నాలుగవ వార్డు జలమయం కావడంతో వార్డులో నివాసముంటున్న ప్రజలు కంటిని కునుకు లేకుండా రాత్రి అంతా జాగరణ చేశారు.ప్రతి యేడాది భారీ వర్షాలు కురిసినప్పుడు అల్లా వార్డు జలయయం అవుతున్నా మునిసిపల్ అధికారులు ఏమా త్రం చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వార్డు ప్రజలు మునిసిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వర్షపు నీరు మళ్లీపు చర్యలు చేపట్టి ముంపుకు గురికాకుండా చూడాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## ఆశావర్కర్లకు వేతనాలు పెంచండి

### - జిల్లా సిఐటియు అధ్యక్షురాలు నాగమణి


డాక్టర్‌కు మెమో రాండం అందిస్తున్న దృశ్యం

**బొమ్మనహాళ్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

మండల పరిధిలోని శ్రీధరఘట్ట, బొమ్మనహాల్ పిహెచ్‌సీలలో పనిచేస్తున్న ఆశావర్కర్లు 60 మంది గత 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారని వారికి గౌరవ వేతనం నెలకు 26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు చేసి కొంత మంది ప్రాణాలు సైతం కోల్పోయారని, వారికి 10 లక్షలు ఎక్స్‌గ్రేషియో ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, జీవిత భీమా ప్రతి ఒక్కరికి 10 లక్షలైనా కల్పించాలని, విద్యను బట్టి నిర్సంగ్ శిక్షణ ఇవ్వాలని పనిభారం తగ్గించాలని ప్రభుత్వం అందిస్తున్న సెలవులు, మెటర్నరీ సెలవులు వర్తింప జేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్లపై డా.వివేకానంద రాతపూర్వకమైన మెమోరాండం అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పబ్లిక్ హెల్త్ నర్స్ శ్రీలత, సిఐటి మండల కమిటీ అధ్యక్షులు చెన్నయ్య, రాము, కిరణ్, ఓబులేసు, రాజు, హమాలిబాషా వారితోపాటు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## కష్ట నష్టాలను మిగుల్చుతున్న భారీ వర్షాలు..!

### -ఇంద్రావతి గ్రామంలో 15 ఎకరాల్లో వరిపైరు నీట మునక-ఉండబండ-ఉరవకొండ రోడ్డుపై పారిన వంకనీటితో రాకపోకలకు ఇబ్బందులు-ఇళ్ల మధ్యలో నీరుచేరి దయనీయంగా డ్రైవర్స్, లక్ష్మినరసింహా కాలనీల్లో పరిస్థితి


ఇంద్రావతి గ్రామంవద్ద వరి పైరులో చేరిన వర్షపునీరు దృశ్యం


ఉండబండ-ఉరవకొండ రోడ్డుపై వంకనీరు పారుతున్న దృశ్యం


డ్రైవర్స్ కాలనీలో ఇళ్లమధ్యలోకి చేరిన వర్షపునీరు

**ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ప్రజలకు కష్టనష్టాలు మిగుల్చుతున్నాయి. ఉదయం విపరీతమైన ఎండ సాయంత్రం అయితే చాలు భారీ వర్షం కురుస్తుండటంతో జనజీవనానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మండల పరిధిలోని ఇంద్రావతి గ్రామంలో నెలన్నర రోజుల వయసుగల వరిపైరును పెద్ద వంక నీరు ముంచెత్తింది. గ్రామానికి చెందిన రైతులు అశోక్‌కు చెందిన 6 ఎకరాలు, ఓబులేసుకు చెందిన 2 ఎకరాలు, రాముకు చెందిన 2 ఎకరాలు, ఎర్రిస్వామికు చెందిన ఎకర ం, వన్నూరుస్వామికు చెందిన ఎకరం వరిపైరు నీట మునిగింది. బాధిత రైతులు మాట్లాడుతూ ఎకరాకు పెట్టబడి ఖర్చు లక్ష రూపాయలు అయిందని భారీ వర్షానికి పెట్టుబడులతోపాటు దిగుబడులను కూడా కోల్పోవాల్సి వచ్చిందని వాపోయారు. ప్రభుత్వం పంటనష్టం అంచనా వేయించి పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఉండబండ-ఉరవకొండ గ్రామాల మధ్య ప్రధాన రహదారిపైకి వర్షపునీరు చేరడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రమాదమని తెలిసినా కొందరు వంకనీటి గుండానే రాకపోకలు సాగించడం కనిపించింది. మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో జాతీయ రహదారికి పక్కనగల బీసీ కాలనీ చెరువును తలపిస్తోంది. ఎప్పుడు వర్షం వచ్చినా ఇక్కడ నీరు ముంచెత్తుతుండటంతో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. వర్షం వచ్చిన ప్రతిసారి అధికారులు రావడం చూడటం, వెళ్లడం జరుగుతోందనిగాని నీరు కాలనీలోకి ప్రవేశించకుండా మాత్రం చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలోని డ్రైవర్, లక్ష్మినరసింహా కాలనీల్లో భారీ వర్షాల కారణంగా నీరు ఇళ్లల్లోకి చేరుతుండటంతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతోంది. ఇటీవల కాలనీల్లో సీసీ రోడ్డు వేసిన తరువాత పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైందని ప్రజలు వాపోతున్నారు. రోడ్లు వేసి ఇరువైపులా సరిగ్గా చదునుచేసి ఇళ్లల్లోకి నీరు రాకుండా చేయకపోవడంతో కష్టాలు పడాల్సి వస్తోందని ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులకు పట్టని గురుకులం రోడ్డు..!

### -వర్షం వస్తే అడుగుతీసి అడుగు వేయలేని దుస్థితి
### -ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు


మట్టి రోడ్డుపై నుండి వంకనీరు పారుతున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీ శివార్లలోగల జి.యం.సి.బాలయోగి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు వెళ్లే మట్టి రోడ్డు అడుగులలోతు గుంతలు, రోడ్డు మధ్యలోంచి పారే వంక నీటితో అధ్వాన్నంగా మారిపోవడంతో విద్యార్థినులు, ఉపాధ్యా యులు ఇబ్బందులు పడుతున్నా ఇటు అధికారులకుగాని అటు ప్రజాప్రతిని ధులకుగాని పట్టడంలేదు. పాఠశాల ఇక్కడ ఏర్పాటైన నాటి నుండి ఈ సమస్య ఉండగా గత ఏడాది క్రితం పాఠశాల పక్కనే నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ల పథకం కింద లేఅవుట్‌లో వందలాది మంది పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వడం, అక్కడున్న గోదాముల నుండే మండలాన్నంతటికీ సిమెంట్ సరఫరా చేస్తుండటం జరిగిపోతున్నా రోడ్డును బాగు చేయడంపై మాత్రం ఎవరూ దృష్టి సారించపోవడం విశేషంగా చెప్పాలి. చిన్నపాటి వర్షం కురిస్తే చాలు వంకనీరు రోడ్డు పైనుండి పారుతుండటంతో రోడ్డు దాటి పాఠశాలకు వెళ్లడానికి విద్యార్థినులు, అధ్యాపకులు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. ఇక్కడనాణ్యతప్రమాణాలతో సిమెంటు రోడ్డు ఏర్పాటు చేయడంతో పాటు వంకనీరు పారేందుకు వీలుగా అవసరమైన చోట కల్వర్టులను నిర్మించాల్సి ఉంది. మేజర్ గ్రామపంచాయతీ, పంచాయతీరాజ్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా సమస్య పరిష్కారానికి చొరవ చూపుతారో లేక మీ కష్టాలు మీరు పడండని వదిలేస్తారో వేచి చూడాల్సి ఉంది.

## వన్నూరుస్వామిపై రౌడీ షీట్ నమోదు చేయండి

### -డీఎస్పీకు విన్నవించిన ఎరుకల సంఘం నాయకులు


డిఎస్పీ యు.నరసింగప్పకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** ఎరుకల సునీల్‌ను దారుణంగా హత్య చేసిన దూదేకుల వన్నూరుస్వామి కేసులో చార్జ్‌షీట్ త్వరగా వేసి కఠిన శిక్ష పడేలా చూస్తూ అతనిపై రౌడీ షీట్ కూడా నమోదు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు కావేటి మహేశ్వరి, రాష్ట్ర కార్యదర్శి సాకే పురుషోత్తం కోరారు. మంగళవారం ఉరవకొండలోని పోలీస్ సర్కిల్ కార్యాలయంలో డీఎస్పీను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, సునీల్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో నాడు-నేడు పనులు వేగవంతం చేయండి

### -అవసరమైన ఇసుక సరఫరాకు చర్యలు
### -సమీక్షా సమావేశంలో సూచించిన అధికారులు


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్. చిత్రంలో మైనర్ ఇరిగేషన్ డీఈఈ జయరామ్, ఏఈ పవన్, ఎంఈఓ ఈశ్వరప్ప ఉన్నారు


హాజరైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు

**ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** పాఠశాలల్లో నాడు-నేడు 2వ విడత అధునీకీకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులు సూచించారు. ఉరవకొండ మండలంలో నాడు-నేడు రెండవ విడత కింద ఎంపికైన 52 పాఠశాలలు, రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో పనుల పురోగతిపై మంగళవారం పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ అధ్యక్షతన సమీక్షా సమావేశం జరుగగా మైనర్ ఇరిగేషన్ డీఈఈ జయరామ్, ఏఈ పవన్, ఎంఈఓ ఈశ్వరప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు మంజూరు చేసిన నిధుల్లో 15శాతం నిధులు రివాల్వింగ్ ఫండ్ రూపంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఖాతాల్లో ఇదివరకే జమ చేయడం జరిగిందని వాటిని తొలుత వినియోగించుకోవాలన్నారు. నిర్మాణ పనులకు సంబంధించి ఇప్పటికే అవసరమైన సిమెంటు సరఫరా చేయడం జరిగిందని ఇసుకను కూడా సమకూరుస్తామని పనులు ప్రారంభించి వేగవంతం చేయడంలో అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్దేశించిన మేరకు జరుగాలన్నారు. ఈ సమావేశంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆటస్థలం ఏర్పాటుకు వినతి


ఆటస్థలం ఏర్పాటుకు ఎంపీడీఓకు వినతి పత్రం

**డి.హిరేహాళ్ సెప్టెంబరు 6 ప్రభాతవార్త**

మండలంలోని హెచ్.సిద్దాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఆటస్థలం అసౌకర్యంగా ఉంది. గుంతలు పూడ్చి విద్యార్థులకు అందమైన ఆటస్థలం ఏర్పాటు చేయాలని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాంతరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు హనుమంతరాయుడు మంగళవారం ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ బాస్కర్‌బాబు, ఎంపీపీ పవిత్ర, వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి లకు వినతి పత్రం అందించారు. ఎంపీపీ నిధులతో పాఠశాలకు అందమైన ప్రహారీగోడ నిర్మించి నందుకు సహకారం అందించిన ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఎంపీపీ, ఎంపీడీఓ, కన్వీనర్ లకు ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## అర్చకుల నియామకంలో ఘర్షణ


+ డిహెచ్ఎల్ ఫొటో 01 మురడి దేవాలయంలో ఇరువర్గాలను బైటకు పంపుతున్న ఎస్.ఐ.రామకృష్ణారెడ్డి

**డి.హిరేహాళ్ సెప్టెంబరు 6 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో ప్రసిద్ది చెందిన డి.హిరేహాళ్ మండలం మురడి ఆంజనేయస్వామి దేవాలయం అర్చకుల నియామకంలో ఆలయ మాజీ ఛైర్మెన్ పద్మనాభరెడ్డి, గ్రామ సర్పంచు వర్గం మధ్య ఆదిపత్యంతో మంగళవారం ఘర్షణ చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే దేవాలయంలో రామాంజనేయులు, అనంతశయన అర్చకులుగా పనిచేసేవారు. అర్చకులు అనంతశయన కుటుంబ కలహాల కారణంగా ఆయన సతీమణి ఫిర్యాదమేరకు దేవాదాయ శాఖధికారులు అర్చక పదవినుంచి తొలగించారు. ఒత్తిడి ప్రభావంతో ప్రధాన అర్చకులు రామాంజనేయులు భయంతో అర్చక పదవికి రాజానామా చేశారు. దీంతో రాయదుర్గంవీరభద్రస్వామి దేవాలయ అర్చకులను మురడి ఆంజనేయ స్వామి అర్చకులుగా తాత్కాలికంగా నియమించారు. పాత అర్చకులు కోర్టును ఆశ్రయించడంతో కోర్టు వారి నియామకానికి ఉత్తర్వులు జారీచేసింది. కోర్టు ఉత్తర్వుల మేరకు దేవాదాయశాఖ డిప్యూటి కమీష్నర్ రాణాప్రతాప్ విచారణ నిమిత్తం మురడి దేవాలయంకు చేరుకున్నారు. పాత వారి నియామకం సరికాదని దేవాలయ మాజీ ఛైర్మెన్ వర్గం అలా కుదరదు పాత అర్చకులు రామాంజనేయులను నియమించాలని తెలిపారు. ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది. ఘర్షణసమాచారం అందుకున్న డి.హిరేహాళ్ ఎస్.ఐ.రామకృష్ణారెడ్డి హుటాహుటీన ఘటన స్థలంకు చేరుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పి పంపారు. రాయదుర్గం విశ్వహిందు పరిషత్ సభ్యులు పాత అర్చక కుటుంబ సభ్యులను నియామకం రద్దుచేసి అర్చకులుగా కొత్తవారిని నియమించాలని డీసీకి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం డీసీ మురడి నుండి రాయదుర్గంకు చేరుకుని అర్చకులు,మాజీఛైర్మెన్, సర్పంచువర్గాలతో సమావేశమై ఇరువర్గాలను విచారించివెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఈఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ గ్రేడ్-2 సూపర్‌వైజర్ల భర్తీకు నోటిఫికేషన్ విడుదల

### -ఐసీడీఎస్ ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి

**ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో గ్రేడ్-2 సూపర్‌వైజర్ల పోస్టుల భర్తీకు కర్నూల్ ప్రాంతీయ ఉప సంచాలకుల ద్వారా నోటిఫికేషన్ విడుదలైందని అర్హత కల్గినవారు ఈనెల 12వతేదీలోగాదరఖాస్తుచేసుకోవాలని ఉరవకొండప్రాజెక్టుసీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. 10 సంవత్సరాల సర్వీస్ కలిగి, 10వతరగతి ఉత్తీర్ణులైన 01-07-22వతేదీనాటికి 50 సంవత్సరాల లోపు వయసు కల్గిన అర్హులైన అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు 18న పరీక్ష ఉంటుందన్నారు. కర్నూల్ జోన్ పరిధిలో 216 ఉద్యోగాలు ఉన్నాయని వివరించారు.

## సరదాల కోసం వెళ్లి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దు

**పరిగి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** మండలంలోని ప్రజలు నీటి ప్రవాహ ప్రదేశాలకు సరదాల కోసం వెళ్లి ప్రాణాలమీదకు తెచ్చుకోరాదని పరిగి ఎస్ఐ నరేంద్ర కోరారు. భారీ వర్షాలకు కాలువపల్లి వద్ద గల జయమంగళి నదిపై నీటి ప్రవాహం ఉధృతమవడంతో తాత్కాలికంగా పరిగి - హిందూపురం మార్గాన రాకపోకలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. హిందూపురం వెళ్లే ప్రయాణీకులు కొడికొండ, సిరా హైవే మీదుగా వెళ్లవచ్చన్నారు. సమీప చెరువుల వద్ద నీటి ప్రవాహం అధికంగా వుందని ప్రజలు ఆ ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన కోరారు. ప్రజలకు అత్యావసరమైతే తమను ఏ సమయంలోనైనా సంప్రదించవచ్చని ఎస్ఐ తెలిపారు.

## మధ్యాహ్నం భోజనం ఏజెన్సీలకు ఒక్క రోజు శిక్షణ


శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న ఎంఇఓ తిమ్మప్ప

**బొమ్మనహాళ్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఉద్దేహాళ్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ఒక్క రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తిమ్మప్ప మాట్లాడుతూ.. నాణ్యమైన భోజనంతోనే విద్యార్థులకు ఆరోగ్యం, జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని నాణ్యమైన కూరగాయలు విద్యార్థులకు అందించడంతోనే విద్యార్థుల ఆరోగ్యం మెరుగు పడుతుందని వారు తెలిపారు. వారంలో ప్రతిరోజు వండవలసిన వంటలను వివరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా పరిషత్ హైస్కూల్‌ప్రదానోపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి, నాగభూషణం, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంట ఏజెన్సీలు, సిఆర్‌పిలు అమరేష్, ఇస్మాయిల్‌సాబ్, ఎమ్మార్సీలు మల్లన్న, మంజప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు తప్పనిసరిగా టైంకు బయోమెట్రిక్ వేయాలి ఎంపిడీఓ వెంకట్‌నాయుడు


రికార్డులు పరిశీలిస్తున్న ఎంపిడీఓ

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 06 ప్రభాతవార్త,:** మండల కేంద్రంలోని సచివాలయంను అకస్మిక తనికీ చేసి రికార్డులు పరిశీలించిన ఎంపిడీఓ వెంకట్‌నాయుడు అనంతరం సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా టైంకు సచివాలయంకు వచ్చి బయోమెట్రిక్ వేయాలని తెలిపారు.సంక్షేమఫలాలు ప్రజలకు అందించడంలో అలసత్వం వహించరాదని అన్నారు అర్హులైన ప్రతిఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమఫలాలు అందించాలని అన్నారు

## ప్రతిరైతు పంటలను ఈ క్రాప్‌బుక్ చేయండి ఏఓ సరిత


ఆర్‌బికే రికార్డులరు పరిశీలిస్తున్న ఏఓ సరిత

**బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 06 ప్రభాతవార్త, :** మండలంలోని వేపులపర్తి, భైరవానితిప్ప అర్‌బీకేలను అకస్మిక తనికీచేసిన ఏఓ సరిత మాట్లాడుతూ ప్రతి రైతు తాను వేసిన పంటను ఈక్రాప్ బుకింగ్ చేయాలని అగ్రికల్చర్ అసిస్టెంట్లకు సూచించారు.రైతు ఏపంటైతే వేశారో అపంటకే క్రాప్ బుకింగ్ వేసి ఇన్సూరెన్స్ రాలేదన్న మాట రైతులదగ్గరనుండి వినిపించకుండా తగిన జాగ్రత్తలతో చేయాలని అన్నారు.రైతులు తాము వేసుకొన్న పంటను తామే ఈ క్రాప్‌బుకింగ్ దగ్గరుండి క్రాప్‌బుకింగ్ చేయించుకోవాలని రైతులకు సూచించారు

## రికార్డు స్థాయిలో ధర పలికిన గణేషుని లడ్డు ప్రసాదం

### -రూ.1.10 లక్షలకు దక్కించుకున్న కోలేగుండ్ల విశ్వేశ్వరరావు


వీరశైవ కళ్యాణ మండపంలో శ్రీ విద్య వినాయక ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన వినాయకుడు

**ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ వీరశైవ కళ్యాణ మండపంలో శ్రీ విద్య వినాయక ఉత్సవ సమితి ఏర్పాటు చేసిన గణేషుని లడ్డు ప్రసాదం రికార్డు స్థాయిలో ధర పలికింది. తాపేశ్వరం నుండి ప్రత్యేకంగా తెప్పించిన లడ్డు ప్రసాదాన్ని సోమవారం రాత్రి వేలం నిర్వహించగా ఉరవకొండ పట్టణానికి చెందిన కోలేగుండ్ల విశ్వేశ్వరరావు కైవసం చేసుకున్నారు. స్వామి వారి చైన్‌ను 19,900 రూపాయలకు త్రిలోక్, కలశాన్ని 11,000 రూపాయలకు వడ్డే సుధాకర్‌స్వామి, వెండి విగ్రహాన్ని 27,000 రూపాయలకు కడప కిరణ్ దక్కించుకున్నారు. మంగళవారం కాలనీలో డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపు నిర్వహించారు.

## విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో గార్మెంట్స్ దగ్ధం


కాలి బుడిదైన గార్మెంట్ షాపు

**రాయదుర్గంటౌన్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త) :** సోమవారం కురిసిన భారీ వర్షాలకు రాయదుర్గం పట్టణం 29వా వార్డు కుమ్మర గుండ్ల వీధిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదవశాత్తు ఫయాజ్ గార్మెంట్స్‌లోని సరుకు పూర్తిగా కాలిపోయిందని యజమాని షమీుల్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాత్రి సమయంలో ఓల్టేజ్ ఎక్కువ రావడంతో విద్యుత్ షాట్ సర్క్యూట్ కావడంతో గార్మెంట్స్‌లో ఉన్న దాదాపు రూ. 12 లక్షలు విలువ చేసే సరుకు, వస్తువులు, సామాగ్రి, ఫర్నిచర్ పూర్తిగా కాలి బూడిద అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధితుడు షమీఉల్లా కోరారు.

## వైభవంగా గ్రామ దేవత ఉత్సవాలు


గ్రామదేవత కొల్లాపురమ్మ పుర వీధుల్లో ఊరేగింపు

**డి.హిరేహాళ్ సెప్టెంబరు 6 ప్రభాతవార్త**

డి.హిరేహాళ్ మండలం మురడి గ్రామంలో మంగళవారం గ్రామదేవత కొల్లాపరమ్మ ఉత్సవాలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజారులు ఉదయం అమ్మవారి విగ్రహాన్ని గంగాజలంతో శుభ్రపరచి వివిధ రకాల పూలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారి ముందు కలశాలతో గ్రామంలోని పురవీధులు గుండ ఊరేగింపుగా తీసుకెళ్ళి ఆంజనేయస్వామి వారి ఆలయంలో పూజలు చేయించి తిరిగి ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి తీసుకెళ్ళారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రతేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకుని కానుకలు సమర్పించుకున్నారు. భక్తులకు పూజారులు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

06ATP06.qxd:06ATP06.qxd 07/09/22 11:04 PM Page 1



# ఆ ముగ్గురూ బిజెపి చేతిలో కీలు బొమ్మలు

## - కాంగ్రెస్ ఎపి వర్కింగ్ ప్రెసిడెంట్ డా.తులసిరెడ్డి
## - రాహుల్ పాదయాత్రను విజయవంతం చేయండి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు

అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ప్రతిపక్ష నేత చంద్ర బాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌లు బిజెపి చేతిలో కీలు బొమ్మలుగా మారారని వాళ్లకు, ఆ పార్టీ వారికి ఓట్లు వేసినా బిజపి వారికే ఓట్లు వేసినట్లు అవుతుందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.తులసిరెడ్డి ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలని, ఆ సమయం ఆసన్న మైందని ప్రస్తుతం జరగబోయే రాహుల్ గాంధీ పాదయాత్రను విజయవంతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపు నిచ్చారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన విలేక ర్ల సమావేశంలో కాంగ్రెస్ నేత తులసి రెడ్డితోపాటు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.శైలజానాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు బిజెపి కొమ్ముకా స్తున్నారని, ఈ పరిస్థితుల్లో వారికి ఓట్లు వేయకుండా కాంగ్రెస్ పార్టీని బలపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో టిడిపి, 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిందన్నారు.

ఈ రెండు పార్టీలు పరిపాలనలో ఉన్నప్పుడు విడిపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదనా న్నరు. విభజన హామీలు ఎక్కడికక్కడే గాలికి వదిలేశారన్నారు. విభజన హామీలు అమలు చేయకపోయినా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించలేని స్థితిలో సీఎం, మాజీ సీఎంలు ఉన్నారని ఆయన విమర్శిం చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర విభజన జరిగిందని, ఈ పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా, బుందేల్‌కండ్ ప్యాకేజీ అంటూ 25వరాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఈ 25 వరాలను అమలు చేసి ఉంటే సీమాంధ్ర ఎంతో అభివృద్ధి చెందేదన్నారు. అయితే బిజెపి దేశానికి శనిగా దాపురించిందని, బిజెపి పాలనలో అప్పుల భారతం అయిందన్నారు. గత ప్రభుత్వాలు సంపాదించిన ఆస్తులను నలుగు రు గుజరాతీయులకు కట్టబెడుతున్నారని ఆయన విమర్శించారు. గ్యాస్, డీజి ల్, పెట్రోల్ ధరలు పెంచుకుంటూ పోతున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్రాన్ని గట్టిగా ప్రశ్నించలేక పోతున్నారని, వైసిపి, టిడిపిలను ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా బిజెపి అంటే నిర్వచనాన్ని తులసిరెడ్డి చెప్పా రు. బి అంటే బాబు, జె అంటే జగన్‌మోహన్‌రెడ్డి పి అంటే పవన్ కళ్యాణ్ అని ఆయన నిర్వహించారు. ఈ నేపథ్యం లో కాంగ్రెస్ ఫార్టీని బలోపేతం చేయడం ద్వారా ఆ పార్టీ దేశాన్ని రక్షిస్తుందని ఆయన వెల్లడిం చారు. రాహుల్ గాంధీ పర్యటనను విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. భారత్‌జూడో పాదయాత్రను ప్రణాళిక చేసేందుకు ఈ సమా వేశం ఏర్పాటు చేశామని, అక్టోబర్‌లో ఆంధ్రప్రదేశ్‌లో రాహుల్ గాంధీ పాద యాత్ర ఉంటుంద న్నారు. ఈ దేశాన్ని మోడీ, అమిత్‌షాలు కలిసి దుర్మా ర్గమైన పాలన కొనసాగిస్తున్నారని, కులమతాల పరంగా ప్రాంతాల పరంగా ఆహారపు అలవాట్ల పరంగా, వేషధారణ పరంగా ప్రజలను విభజి స్తున్నారని దుయ్య బట్టారు. వీటిని ఎదుర్కొనేందుకు ఆర్ఎస్ఎస్ విధానం ఎండగ ట్టేందుకు రాహుల్ గాంధీ ఈ నెల 7వ తేది నుంచి పాదయాత్ర చేపడు తున్నారని, దేశంలోని కన్యకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయా త్రను కొనసాగి స్తున్నారని ఆయన వెల్లడించారు. ఈ పాదయాత్ర దేశ చరిత్రలో ఒక మైలు రాయిగా ఉండబోతోందని, ఈ పాదయాత్రను విజయ వంతం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత లు దాదా గాంధీ, లక్ష్మీనరసింహయాదవ్, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, శివశంక ర్‌యాదవ్, రవికృప రామానాయుడు, గాజుల వాసు, అశ్వర్థ నారా యణ, అమీర్‌బాషా, ఫకృద్దీన్, అశ్వర్థనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్‌మెన్ కమిటీ ముందు వాదనలు వినిపించిన "దుర్గం" నేతలు

## - అన్ని విన్న కమిటీ సభ్యులు అధినేతకు విన్నవిస్తామన్న వైనం

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీలో అసమ్మతివర్గాలు ఫోర్‌మెన్ కమిటీ ముందు హాజరై తమ వాదనలు వినిపించినట్లు సమాచారం. ఈనెల 6వ తేదిన కమిటీ ముందు హాజరుకావాలని అధిష్టానం అదేశించిన నేపథ్యంలో ఇన్‌ఛార్జి ఉమామహేశ్వరనాయుడు, అసమ్మతివర్గాలకు చెందిన మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఉపాధ్యక్షులు హనుమంతరాయచౌదరి, తనయుడు మారుతి చౌదరి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కంబదూరు కరణం రామ్మోహన్ చౌదరి, సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మోరేపల్లి మల్లికార్జునలను విడివిడిగా విచారించిన కమిటీలో వారి అభిప్రాయాలను ప్రశాంతంగా విన్నట్లు సమాచారం, ఇన్‌చార్జి ఉమామహేశ్వర నాయుడుతో కూడా ప్రత్యేకంగా కమిటీ సమావేశమై చర్చించినట్లు సమాచారం. కమిటీ అమీతుమీ తేల్చకపోయినా అన్ని వివరాలను అధినేత చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళతామని పేర్కొ న్నట్లు సమాచారం. అవస రమైతే మరోసారి కమి టితో చర్చించేందుకు రావాల్సి ఉం టుందని కూడా పేర్కొన్నట్లు సమాచా రం. కమిటీతో చర్చల అనంతరం రెండు వర్గాలు తమ పట్ల సానుకూలంగా కమిటీ వ్యవహరించిందని, తమకు అను కూలమైన రాజకీయ వాతావరుణమే ఉంటుందనే భావనలను వ్యక్తప రచడం విశేషం.

# పివికెకె కళాశాలలో ఘనంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి తనయుడు క్రిష్ణ కిషోర్ జన్మదిన వేడుకలు







అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ పల్లె కృష్ణకిషోర్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. తన ముద్దుల కుమారుడు పల్లె కృష్ణకిషోర్‌కు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కుమారుడుకిషోర్‌కు తన తండ్రి పల్లె రఘు నాథరెడ్డి ఆశీస్సులు అందించారు. కుమారుడికి విలువైన బహుమతిని కానుకగా అందజేశారు. తన కుమారుడు జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల వ్యాప్తంగా ఉన్న పివికెకె కళాశాల, బాలాజీ విద్యా సంస్థల బోధన సిబ్బంది తోపాటు పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ నాయక ులు పల్లె అభిమానులు ఆరు మండలాల కేంద్రాల్లో కేక్ కట్ చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పల్లె వెంకటకృష్ణకిషోర్‌ను ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ పల్లె కృష్ణకిషోర్‌రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

# చాగల్లు డ్యాం గేట్లు ఎత్తివేయడం దారుణం

## - ఇది రాజకీయమే.. - పెద్దపప్పూరు పోలీస్ స్టేషన్‌లో ఇరిగేషన్ ఎస్ఇపై ఫిర్యాదు చేశా - తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడి



జెసి ప్రభాకర్‌రెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గం పెద్దపప్పూరు మండలంలోని పెన్నా నదిపై నిర్మించిన చాగల్లు రిజర్వాయర్‌కు సంబంధించి 8గేట్లు ఎత్తివేసి నీటికి కిందికి వదలడాన్ని టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి తప్పుబట్టారు. ఎమ్మెల్యే చెప్పారన్న కారణంతో నీటిపారుదల శాఖ అధికారులు డ్యాం గేట్లను ఎలా ఎత్తి వేస్తారు. అనాలోచితంగా చాగల్లు డ్యాం గేట్లు ఎత్తివేతపై పెద్ద పప్పూరు పోలీస్ స్టేషన్‌లో సంబంధిత అధికా రులపై చర్యలు తీసుకోవానలి స్వయంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు. అనంతపురం నగరంలోని లక్ష్మీనగర్‌లోగల తమ నివాసంలో యువనాయకుడు జెసి పవన్‌రెడ్డి 58 ఏళ్ల పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అభిమానులు, టీడీపీ కార్యకర్తల సమక్షంలో జెసి పవన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. తాడిపత్రి పట్టణం మునిగిపోవాలన్న రాజకీయంతోనే చాగల్లు రిజర్వాయర్ గేట్లు ఎత్తివేశారని, ఆయన ఆరోపించారు. ఎక్కువగా చదువు కోని, పరిజ్ఞానం లేని రాజకీయ నాయకులు చెబితేనే నీటి పారుదల శాఖ అధికారులు చాగల్లు రిజర్వేయర్‌గేట్లు ఎత్తివేయడమేనా అని ఆయన ప్రశ్నిం చారు. చాగల్లు రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లోను గుర్తిస్తూ అవసరమైన డ్యాం గేట్లను ఎత్తుకుం టూ పోవాలని డ్యాంకు ఉన్న 8 గేట్లు ఒకేసారి ఎత్తివేయడం వల్ల డ్యాంలోని నీరంతా పోయిందని అదే సమయంలో ఆ నీరంతా వచ్చి పంటలను దెబ్బతీశాయని, తాడి పత్రి ప్రజలకు అనేక సమస్యలు తెచ్చిపెట్టా యన్నారు. తాడిపత్రి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, దెబ్బతినే విధంగా రాజకీయం చేసి చాగల్లు రిజ ర్వాయర్ గేట్లు ఎత్తి వేశారని ఆయన ఆరోపించారు. అందుకే ఇందుకు కారకులైన ఇరిగే షన్ శాఖ ఎస్ఇ, ఈఈ, డిఈలపై చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఆయన వెల్లడించారు.

# పొంగి పోర్లుతున్న వాగులు-వంకలు

## ఆత్మకూరులో 55.8 మి,మి వర్షాపాతం నమోదు



తలుపూరులో గల వంక పొంగిపోర్లుతున్న దశ్యం



ఆత్మకూరు సెప్టెంబర్ 6 ప్రభాదవార్త

ఆత్మకూరు మండలంలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి వాగులు,వంకలు,చెక్‌డ్యాంలు పొంగిపోర్లుతున్నాయి.మండలంలో 55.8 మి,మి వర్షాపాతం నమోదు అయిందని ఏఎస్ఓ మమత తెలియ జేశారు.మండలంలో కురిసిన భారీ వర్షానికి తలుపూరు,ఆత్మకూరులో లోతట్టు ప్రాంతాలల్లో ఉన్న ఇండ్లులోకి వర్షంనీరు చేరటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని బాధితలు ఆవేదన వ్యక్తంచేశారు.తలుపూరులో గ్రామ మద్యలో గల వంకలో భారీనీరు పారటంతో ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడామని గ్రామవాసులు తెలిపారు.తలుపూరులో ఉన్న వంకకు బ్రిడ్జ నిర్మించాలని ప్రజలు కోరారు.

# ప్రజల దరికే సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే వైవిఆర్



పథకాల గురించి ఎమ్మెల్యే వైవిఆర్ వివరిస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

రాష్ట్రంలో అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు వారి దరికి చేరుస్తూ మంజూరైన నిధులను నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తున్న ఘనత సిఎం జగన్ నేతృత్వంలోని వైకాపా ప్రభుతానికే దక్కు తుందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 11వబ్లాక్ పరిధిలో మంళవారం చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కమీషనర్ గంగిరెడ్డి, కౌన్సిలర్ నదిముల్లాఫారుక్ ఆద్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం అందచేస్తున్న ఫించన్లు, చేయూత, రైతు భరోసా, విద్యాదీవెన, అమ్మఒడి, తదితర పథకాల గురించి ప్రజలకు వివరించారు. మరోదఫా ముఖ్యమంత్రిగా జగన్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. కాగా పలువురు ప్రజలు తమకు ఫించన్లు మంజూరు చేయాలని, పట్టా మంజూరైనప్పటికి ఆర్థిక ఇబ్బందుల కారణంగా నిర్మాణాలు చేపట్టలేకపోతున్నామని ఎమ్మెల్యే వద్ద వాపోయారు. ప్రభుత్వమే ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దశల వారిగా అందరి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివా సరెడ్డి, పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, మా జీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు వాల్మీకి శివ, వరదరాజులు, ఫారుక్, వెంకటరమణ, సివి రంగారెడ్డి, బేడల వెంకట రాము డు, నిషాంత్ కుమార్‌రెడ్డి, భీమలింగ, దస్తగిరి, కొత్తపల్లి రంగయ్య, దాదు, జిల్లా నాయకు లు బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, రంగ స్వామి, మర్తాడ్ అన్సర్, బ్రహ్మేంద్రకుమార్, విజయభాస్కర్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాతృ వందన వారోత్సవాలు





గర్భణీలకు అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

ఆత్మకూరు సెప్టెంబర్ 6 ప్రభాతవవార్త

ఆత్మకూరు ఆరోగ్యకేంద్రంలో మాతృ వందన వారోత్సవాలు,ఆశాడే కార్యక్రమం ఘనంగా వైద్య సిబ్బంది నిర్వహించారు.మాతృ వందన వారోత్సవాలులో గర్భణీలు,బాలింతలకు అందించే సేవలు గురించి అవగాహన కల్పించడం జరిగాంది.ఈ సందర్భంగా వైద్యులు దయాకర్ మాట్లాడుతూ గర్భణీ స్త్రీలకు మొదటి త్రైమాసికం లేదా 12 వారాలలో రిజిస్టర్ చేసుకొని టి,డి టీకా ధనుర్వాతం రాకుండా ఇస్తారు,అలాగే గర్భణీ స్త్రీలకు ప్రతి నెల 9వ తేదిన ప్రధానిమంత్రి మాతృ వందన యోజన కార్యక్రమంలో భాగంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రిల్లో పరీక్షలు నిర్వహించి మొదటి సారి గర్భం ధరించిన వారికి మొదటి దఫా పారితోషికం క్రింద 1000 రూపాయలు గర్భణీ అకౌంట్‌లో వేయడం జరుగుతుంద న్నారు. అలాగే 5 నెలలు పూర్తి స్థాయిలో డాక్టర్ చెక్ అప్ తరువాత 2000 జమ చేయబడుతుంది.గర్భణీ స్త్రీలు కాన్పు అయి బిడ్డకు 3వ దఫా టీకాలు పూర్తి అయిన తరువాత 3వ దఫా క్రింద 2వేలు ఇస్తామన్నారు. మాతృ వందన కార్యక్రమం క్రింద తెల్లరేషన్ కార్డు కల్గిన ఉన్న వారికి మొదటి సారి గర్భం ధరించిన వారికి ప్రభుత్వం 5 వేలు రూపాయలు పారితోషికం అందిస్తుం దన్నారు.కాబ్బటి గర్భణులు ఈ కార్యక్రమంపై అవగాహన కల్గి వుండి సేవలు పొందా లన్నారు.ఆశా కార్యకర్తలకు సీజనల్ వ్యాధులపైన, పౌష్టికాహార వారోత్సవాల ఆవశ్యకత గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు సునీల్‌కుమార్, వైద్యసిబ్బంది నాగేశ్వరయ్య, మునాఫ్, చంద్రావతి,వెంకటరత్నమ్మ,ఆశా వర్కర్లు తదితరులు పాల్గోన్నారు.

# ఆర్‌జె.రత్నాకర్‌తో భేటి అయిన కదిరి మున్సిపల్ చైర్మన్ పరికి సాదిక్



ఆర్.జె.రత్నాకర్‌ను శాలువతో సత్కరిస్తున్న దృశ్యం

పుట్టపర్తి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త

కదిరి మున్సిపల్ చైర్మన్ పరికి సాదిక్ తమ మున్సిపల్ కౌన్సిలర్లతో శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్‌ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్‌తో మంగళవారం భేటి అయ్యారు.ముఖ్యంగా వెనుకబడిన కదిరి ప్రాంతాన్ని కూడా శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా వీలైనంత సహాయ సహకారాలు అందించాలని, ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. శ్రీసత్యసాయి జిల్లాలో సాయి భక్తులు అధికంగా ఉన్న ప్రాంతం, మరియు సేవాదళ్ సభ్యులు ఎక్కువగా వచ్చే ప్రాంతం కూడా కదిరి అని, ఆ ప్రాంతానికి, ఆ ప్రాంత వాసులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాల్సి ఉన్నా ట్రస్ట్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా రత్నాకర్ హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది. రత్నాకర్ ఛాయచిత్రం కలిగిన ఫోటో కేక్‌ను కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు షబ్బీర్, షాను, బొబ్బిలి రవి, దాదీపర్, సయ్యద్, జబీలు పాల్గొన్నారు.

# బాషా నైపుణ్యాలపై జాతీయ వెబినార్



జాతీయ వెబినార్‌లో పాల్గొన్న అధ్యాపకులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో భాషానైపుణ్యాలు (ఎల్ఎస్ఆర్‌డబ్ల్యూ) యొక్క ప్రాధాన్యతపై జాతీయ వెబినార్ నిర్వహించారు. ఈ వెబినార్‌లో ముఖ్య వక్తలుగా జెఎన్‌టియు ప్రొ.విబి.చిత్ర వినడం, చదవడం నైపుణ్యాలను వివరించారు. మరొక వక్త ఎస్‌కెయు ఇంజినీరింగ్ కళాశాల నుండి ఆంగ్ల విభాగ సహాయ ఆచార్యులు డా.విఎల్ఐ ఇసాక్ మాట్లాడారు. వ్రాయడం యొక్క నైపుణ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎసిఆర్ దివాకర్‌రెడ్డి వెబినార్‌ను ప్రారంభిస్తూ, విద్యార్థులు ఈ వెబినార్ ద్వారా భాషా నైపుణ్యాలను పెంపొందించుకునే వేదికగా మలచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగపు అధ్యాపకులు, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితులకు ధీమా వైఎస్ఆర్ భీమా - మేయర్ మహ్మద్ వసీం



బాధితులకు భీమా తక్షణ సహాయం అందిస్తున్న మేయర్

అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

బాధితులకు ధీమాగా వైఎస్ఆర్ భీమా నిలుస్తోందని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 29వ డివిజన్‌కు చెందిన జగదీష్ మంగళవారం మృతి చెందగా వారి కుటుంబానికి వైఎస్ఆర్ భీమా వర్తిం చడంతో తక్షణ సాయంగా రూ.10వేలు నగర మేయర్ మహ్మద్ వసీం స్తానిక కార్పోరేటర్ సైఫుల్లా బేగ్‌తో కలిసి బాధిత కుటుంబానికి అందించారు. మిగిలిన రూ.90వేలు త్వరలోనే బాధిత కుటుంబానికి అందిస్తామని వారు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కుటుంబ పెద్ద మరణిస్తే వారి కుటుంబం ఇబ్బంది పడకూడదన్న లక్ష్యంతో వైఎస్ఆర్ భీమా పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ అనిల్‌కుమార్‌రెడ్డితోపాటు బీమా మిత్రులతోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.